**PRESS MONITOR**

Publication : Nava Telangana
Edition : Hyderabad
Date : September 22, 2016

***Headline:*** *Water Purifiers from Hindware*

# హిందవేర్ నుంచి వాటర్‌ప్యూరిఫైయర్లు

హైదరాబాద్: శానిటరీ ఉత్పత్తుల దిగ్గజ సంస్థ హెచ్ఎస్ఐఎల్ 'మూన్‌బౌ' పేరుతో నీటి శుద్ధి యంత్రాలను (వాటర్ ప్యూరిఫైయర్) దేశీయ మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ విభాగంలో నాలుగు మోడళ్లను బుధవారం మార్కెట్లోకి విడుదల చేసింది. వీటి ధరలను రూ.12,990 నుంచి రూ.26,990గా నిర్ణయించింది. ఈ సందర్భంగా హెచ్ఎస్ఐఎల్ లిమిటెడ్ కన్జ్యూమర్ ప్రోడక్ట్స్ విభాగం ప్రెసిడెంట్ రాకేష్ కౌల్ మాట్లాడుతూ దేశంలో శుద్ధమైన నీరు లభించడం కష్టతరంగా మారిన నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రపంచ శ్రేణి వాటర్ ప్యూరిఫైయర్లను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లుగా వివరించారు. ఈ రంగంలో వచ్చే మూడేండ్లలో 10 శాతం మార్కెట్ వాటా సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కాగా నాలుగైదు ఏండ్లలో ఈ మార్కెట్‌లో మూడో స్థానంలో నిలువాలని నిర్దేశించుకున్నామన్నారు. వ్యాటర్ ప్యూరియర్ అమ్మకాల వృద్ధిని బట్టి ప్లాంట్ ఏర్పాటును యోచిస్తున్నామన్నారు. అయితే ఇప్పుడే దీనిపై స్పష్టత ఇవ్వలేమన్నారు. ప్రస్తుతం అసెంబ్లింగ్ ద్వారా ఈ ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినట్లుగా వివరించారు. దేశంలో సంఘటిత వాటర్ ప్యూరిఫైయర్ మార్కెట్ ప్రస్తుతం 20-22 శాతం వృద్ధితో రూ.4,000 కోట్లుగా ఉందని విశ్లేషించారు. హెచ్ఎస్ఎల్ గ్రూపు 6 కోట్ల వినియోగదారులకు చేరువయ్యిందన్నారు. డెహ్రాడూన్‌లో వాటర్ హీటర్ ఉత్పత్తుల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

